31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 28 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8

## అల్ఫోర్స్‌లో ఘనంగా సారంగ్ వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 27 :** మల్యాల మండల కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో శుక్రవారం సారంగ్ పేరుతో ఆత్మీయ వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి, మంచి ప్రయోజకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి రావాలంటే జీవితంలో క్రమశిక్షణను అలవర్చుకోవాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా మెలగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను, మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. జూనియర్ విద్యార్థులు సీనియర్లకు పాటలు, నృత్యాలతో అలరించి కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు. అనంతరం చైర్మన్, ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రెవెన్యూ, ఎన్‌హెచ్ శాఖల మధ్య

# సమన్వయ లోపం

### పరిహారం కోసం నిర్వాసితుల ఎదురుచూపు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 27 :** జగిత్యాల జిల్లా కేంద్రానికి చుట్టు ఉన్న గ్రామాలు, పట్టణ శివారులో ఎన్ హెచ్ 63, ఎన్ హెచ్ 563 జాతీయ రహదారుల విస్తరణ కోసం విలువైన భూములు కోల్పోయిన రైతులకు రెవెన్యూ, భూసేకరణ, జాతీయ రహదారుల శాఖల మధ్య సమన్వయం కొరవడి, భూసేకరణ పరిహారం కోసం భూసేకరణ, జాతీయ రహదారుల శాఖ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు. ఎన్ హెచ్ 63 నిజామాబాద్, జగదల్పూర్, ఎన్ హెచ్ 563 జగిత్యాల, కరీంనగర్, వరంగల్ రహదారుల 4లైన్ల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం రూ.10,034 కోట్ల నిధులు మంజూరు చేసింది. మొత్తం 271 కిలోమీటర్ల విస్తరణలో భాగంగా ముఖ్యంగా ఎన్. హెచ్ 563 కోసం కరీంనగర్, వరంగల్ మధ్య 30 గ్రామాల్లో భూసేకరణ జరిగి పరిహార ప్రక్రియ పూర్తవుతోంది. ఎనొహెచ్ 63 జగిత్యాల మంచిర్యాలలో ఆలైన్మెంట్ మార్పులు, సామన్య ప్రజల నివాస స్థలాల సేకరణ వల్ల రైతులు ఓవైపు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ హెచ్ 63, 563 ఆలైన్మెంట్ మార్పుల కారణంగా నివాస స్థలాలు, విలువైన వ్యవసాయ భూములు కోల్పోయారు. జాతీయ రహదారుల విషయంలో జగిత్యాల జిల్లా కేంద్రం చుట్టు ఉన్న గ్రామాలు, మెట్పల్లి, కోరుట్ల, ధర్మపురి మీదుగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు మార్కెట్ ధర కన్నా తక్కువగా పరిహారం నిర్ణయించారు. జగిత్యాల జిల్లా కేంద్రం చుట్టు ప్రక్కల -2లో

### జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

## రోడ్డు భద్రతకు ప్రాధాన్యత

**కోరుట్ల పట్టణంలో వాహన డ్రైవర్లకు ఉచిత నేత్ర వైద్య పరీక్షల శిబిరం**





**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఫిబ్రవరి 26::--** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎస్పీ అశోక్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. లారీ, డీసీఎం, కారు, అంబులెన్స్, ఆటో తదితర వాణిజ్య మరియు ప్రజా రవాణా వాహన డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ రోడ్డు భద్రతపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ సర్వేంద్రియాలలో నేత్రం ప్రధానం. కంటి చూపు స్పష్టంగా ఉండటమే సురక్షిత డ్రైవింగ్‌కు మౌలిక అవసరం. కళ్ళు సరిగా కనిపిస్తేనే మెదడు స్టీరింగ్, క్లచ్, బ్రేక్ వంటి నియంత్రణలపై సమయానికి స్పందిస్తుంది. -2లో

## రాష్ట్రాల అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి

**-విద్యతో సామాజిక అసమానతలు తొలుగుతాయి**

**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 27:** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరును మార్చి,అమలులో నిబంధనలు కఠినతరం చేపట్టే ముందు రాష్ట్రాల అవసరాలను పరిగణలోకి తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో రూ.12 లక్షల నిధులతో అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఉపాధి హామీ పథకం పై నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణకు ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే ఉపాధి హామీ పథకాన్ని బలో పేతం చేయాలని పేర్కొన్నారు. తెలంగాణలో వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు ఈ పథకంపై ఎక్కువగా ఆధారపడుతున్నారని నిబంధనలు కఠినతరం చేయడం, పనిదినాల పరిమితి, సాంకేతిక అడ్డంకులు వంటి అంశాలు రాష్ట్రానికి నష్టంగా మారే అవకాశం ఉందని తెలిపారు.రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజా ప్రతినిధులు కేంద్ర -2లో

## ప్రజలకు ఇబ్బందులకు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

**-జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 27 :** పవిత్ర రంజాన్ మాసంలో ప్రజలకు ఇబ్బందులకు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జమా మసీద్ వివిధ మసీదులకు డస్ట్ బిన్లు, బ్లీచింగ్ పౌడర్ ను మున్సిపల్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ వాణి మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, పట్టణంలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య పనులు విస్తృతంగా చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ జీనత్ పర్వీన్ మున్నా,కమిషనర్ స్పందన,కౌన్సిలర్లు అనీస్ ఖుతేజ హసీబోద్దీన్; దుమాల రాజ్కుమార్,అధికారులు ఆనంద్,అనిల్, సిబ్బంది,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా ఫేర్ వెల్ వేడుకలు




**చురకలు విలేకరి, జగిత్యాల , ఫిబ్రవరి 27 :** జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్, శివ వీధిలో గల ఆల్ఫోర్స్ పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించి 10వ, 9వ తరగతి విద్యార్థుల కోసం “జాయ్” పేరుతో ఆత్మీయ వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి, మంచి ప్రయోజకులుగా ఎదగాలని ఆకాంక్షించారు.నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి రావాలంటే జీవితంలో క్రమశిక్షణను అలవర్చుకోవాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా మెలగాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను, మధుర జ్ఞాపకాలను గురు చేసుకున్నారు. జూనియర్ విద్యార్థులు సీనియర్లకు పాటలు, నృత్యాలతో అలరించి కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు. అనంతరం చైర్మన్, ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

## రోడ్డు భద్రతకు ప్రాధాన్యత

**మొదటి పేజీ తరువాయి...** డ్రైవర్లు తమ ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా భద్రత కల్పించే బాధ్యతతో వాహనం నడపాలి అని సూచించారు.వైద్యులు మాట్లాడుతూ నిరంతరం డ్రైవింగ్ చేసే వారు కనీసం ఆరు నెలలకు ఒకసారి నేత్ర పరీక్ష చేయించుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. శిబిరానికి హాజరైన డ్రైవర్లు ఉచిత నేత్ర పరీక్షలు చేయించుకొని, అవసరమైన వారికి వైద్య సలహాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ అడ్లూరి రాములు, సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి, ఎస్సై రామచంద్రం, మెట్ పల్లి పోలీస్ అధికారులు, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహేద్ ఉల్ ఆహద్,వైద్యులు డా. రేగొండ రాజేష్, డా. సంపత్ కుమార్, డా. సమీర్, డా. కుమార్, లారీ యూనియన్ అధ్యక్షుడు అన్వర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ, ఎన్‌హెచ్ శాఖల మధ్య సమన్వయ లోపం

**మొదటి పేజీ తరువాయి...**ఐదు కిలోమీటర్ల పరిధిలో భూములు రేట్లు మండిపోతున్నాయి. ఎక్కడ చూసిన గజానికి సుమారు రూ.10వేలు పలుకుతోంది. ఎన్హెచ్ 63, 563లో భాగంగా జిల్లా కేంద్రం చుట్టు సేకరిస్తున్న భూములకు మాత్రం అతి తక్కువ పరిహారం చెల్లిస్తున్నారని భూనిర్వసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏరియాను బట్టి ప్రభుత్వ విలువ గజానికి రూ.500 నుండి రూ.1000 లోపే ఉండడంతో నిర్వసితులు తమకు తక్కువ పరిహారం ఇస్తున్నారని వాపోతున్నారు. మార్కెట్ రేటుకు అనుగుణంగా పరిహారం పెంచడంతో పాటు భూసేకరణ డబ్బుల జారీలో ఆలస్యం జరుగుతుందని నిర్వసితులు పేర్కొంటున్నారు.

**కొందిరికి పరిహారం.. మరికొందరికి పరిహాసం...**

ఎన్ హెచ్ 63, ఎన్ హెచ్ 563 విషయంలో భూసేకరణ భత్యాలు చూసే రెవెన్యూ శాఖ, జాతీయ రహదారుల శాఖల మధ్య సమన్వయం కొరవడింది. జిల్లా కేంద్రంలోని చుట్టు చల్గల్ తదితర గ్రామాలకు చెందిన భూనిర్వసితులకు కొందరికి పరిహారం అందగా, మిగిత వారు కార్యాలయాల చుట్టు తమకు రావాల్సిన పరిహారం కోసం జగిత్యాల ఆర్డీవో కార్యాలయం, జాతీయ రహాదారుల శాఖ అధికారి మంచిర్యాల కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు. గతంలో మ్యాన్యువల్ గా భూసేకరణ అధికారి చెక్కులు జారీ చేస్తుండగా, ప్రస్తుతం ఆన్లైన్ ద్వారా బ్యాంకు ఖాతాలను పరిశీలించి పరిహారం డబ్బులు ఆన్లైన్ ద్వారా వేరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత మంచిర్యాలలోని జాతీయ రహదారుల శాఖ అధికారి అనుమతి అనంతరం భూనిర్వసితుల ఖాతాకు బదిలీ అవుతున్నాయి. అయితే చల్ గల్ తదితర గ్రామాల్లో కొందరు నిర్వసితులకు ఆన్లైన్ ద్వారా పరిహారం డబ్బులు జమ కాగా, కొందిరికి ఇంకా డబ్బులు జమకాకపోవడం గమనార్హం. అయితే కొందరు దళారులు నిర్వసితులను ఆశ్రయించి జాతీయ రహదారుల శాఖ మంచిర్యాల కార్యాలయంలో చేతులు తడుపుతేనే పరిహారం డబ్బులు వస్తాయని నమ్మించి నిర్వసితుల వద్ద డబ్బులు గుంజుతున్నట్లు తెలిసింది. నిర్వసితులకు రావాల్సిన పరిహారం డబ్బుల విషయంలో మ్యానువల్ చెక్కు విధానం వదిలి పెట్టి ఆన్లైన్ ద్వారా అందిస్తుండడంతో ఉద్యోగులకు అవగాహన లేకపోవడంతో సరైన పద్ధతిలో బదిలీ జరుగక ఇటీవలే సుమారు రూ.4 కోట్ల పరిహారం డబ్బుల లావాదేవిలు ఫెయిల్ అయినట్లు తెలిసింది. భూసేకరణ, జిల్లా యంత్రాంగం, మంచిర్యాలలోని జాతీయ రహదారుల శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతోనే పరిహారం డబ్బులు ఆన్లైన్ బ్యాంకింగ్ ద్వారా తొందరగా వేసే అవకాశం ఉన్న అలా జరగడం లేదని పలువురు నిర్వసితులు వాపోతున్నారు. భూ సేకరణ అధికారులు, జిల్లా యంత్రాంగం, నేషనల్ హైవే అథారిటీ అధికారులు భూ నిర్వసితులకు నష్ట పరిహారం అందించే విషయంలో తగిన చర్యలు తీసుకోని దళారుల నుండి నష్టపోకుండా కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# రాష్ట్రాల అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి



**మొదటి పేజీ తరువాయి...** ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. పేద మధ్య తరగతి ప్రజల పిల్లలు ప్రైవేట్ ప్లే స్కూల్ తరహా మౌలిక సదుపాయాలు నాణ్యమైన బోధన కల్పించే విధంగా అంగన్వాడిల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వంతో కలిసి పని చేసి గ్రామాల అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందని,రైతు భరోసా నిధులు త్వరలో విడుదల చేస్తామని తెలిపారు. రైతులకు ఏకకాలంలో 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత దేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.విద్యతో సామాజిక అసమానతలు తొలుగుతాయని చిన్నారులకు విద్యను అందించేందుకు అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజా గౌడ్,ఉప సర్పంచ్ చాంద్ పాషా, ఎంపీడీవో చిరంజీవి,డిఈ మిలింద్, మండల పంచాయతీ అధికారి సుష్మ,ఏఈ ప్రసాద్,సిడిపిఓ మమత,నాయకులు కోల శ్రీనివాస్,ఏనుగు మల్లారెడ్డి, సర్పంచ్ బెజ్జంకి మోహన్,గోపి,రమేష్,తిరుపతి గౌడ్, గంగాధర్,ముఖీద్,ఆది రెడ్డి,వెంకన్న,శేఖర్ గౌడ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేములకుర్తి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (27) :** అతిపూరతన అలాయం దాదాపు ఐదు వందల సంవత్సరాల కాలం నాటి ఆలయాలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఆలయం రాతితో ఏర్పాటు చేయబడి ఆలయ గర్భాలయం శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామివారి మూల విరాట్ ముడుమిటర్ల పోడవుతోపాటు స్వామివారి కుడి భాగాన గోదాదేవి అమ్మవారి రెండుమిటర్ల, స్వామివారి ఎడమ భాగాన రామనుజులవారి రాతి విగ్రహాలు కొలువుదీరి ఉన్నాయి. ఈ ఆలయంలో 12 మంది ఆళ్వారులు, సాలగ్రామాలు, గర్భాలయం పైన పద్మవ్యూహంతో రాతితో చెక్కబడ్డాయి. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామానికి చెందిన అతి పురాతన ఆలయం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం గోదావరి నదితిరన ఉంది ఈ ఆలయం ప్రతి సవత్సరం వార్షికంగా



హోలీ కి మూడు రోజుల ముందు నుండి. దేవాలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ గ్రామ ప్రజల సహాయ సహకారా లతో ఉత్సవాలు జరుగుతాయి. కొన్ని సంవత్సరాలుగా నిర్మల్ జిల్లా ఖానా పూర్ యజ్ఞర్చకులు చక్రపాణి వాసుదే వాచార్యులు ,చక్రపాణి నరసింహమూర్తి చార్యులు లచేతుల మిదుగా ఆల యంలో స్వామివారికి అభిషేకాలు, యజ్ఞము, ఆలయ బలిహరణం కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాస్ చార్యు లు, మంత్రరాజం జానకిరామచార్యులచే నిర్వహిస్తారు. ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహ మండపం ,యజ్ఞ మండపము, కళ్యాణ మండపము, తులసి కోట, శివపార్వతుల ప్రతిరూపమైన రావి,వేప,ఉసిరి చెట్లు భక్తుల పుజలు అందుకుంటున్నాయి. ఈ ఆలయానికి కోరిన కోరికలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధి చెంది ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుండి బ్రహ్మోత్సవాలకు వేలాది సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యం లో ఉత్సవాలకు ఎర్పాట్లు పుర్తిచేసి భక్తు లకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి బ్రహోత్సవాలకు సిద్ధంగా చేశారు. 28/02/ 2026 శనివారం రోజున ఉదయం ఎనిమిది గంటలకు ఆలయంలో గోదావరి జలాలతో అభిషేకాలు అనంతరం నిత్యవిధి ఆరాధనం, స్వస్తి వాచనం, దేవతామూర్తుల స్థాపనలు, అగ్ని ప్రతిష్ట, హోమము, ధ్వజారోహణం, గరుడపెల్లి, ఆలయ బలిహరణం అనం తరం నిత్యవిది కార్యక్రమాలు 01/03/ 2026 అదివారం రోజున ఉదయం ఎని మిది గంటలకు ఆలయం లో గోదావరి జలాలతో అభిషేకాలు, స్వామి వారి ములవిరాఠ్ కు పులబి, షెకం అనంతరం నిత్యవిధి ఆరాధనం, స్వస్తి వాచనం, దేవతామూర్తుల స్థాపనలు, హోమము, నిత్య పూర్ణాహుతి ,బలిహరణం అనం తరం ఆలయ నిత్యవిది కార్యక్రమాలు 02/03/2026 సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు గోదావరి జలలు, పంచామృత అభిషేకాలు స్వామి వారికీ నిర్వహించిన అనంతరం, నిత్యస్వస్తి వచనం ,యజ్ఞము పూర్ణాహుతి కార్యక్ర మం అనంతరం వెంకటేశ్వరస్వామి అలివేలు మంగా పద్మావతి అమ్మవారు గ్రామ ప్రద క్షణ ఎదుర్కోలు మహోత్సవం అనంతరం కల్యాణ మండపంలో అలివేలు మంగమ్మ ,పద్మావతి శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి వారికీ అర్చకులు చేతుల మీదుగా కళ్యా ణం జరిపీచబడుతుంది.

# హుండీలేని భక్తి మార్గానికి విలువల పునాది వేసిన సౌందర రాజన్

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్

తెలంగాణలో భక్తి, సంప్రదాయ పరిరక్షణకు చిహ్నంగా నిలిచిన ఒక ఆశ్రమ శిల్పి --- సౌందర రాజన్. ఆయన అనూహ్య పరిమాణంలో మనసులు హత్తిన జీవన ప్రయాణం, ఆధ్యాత్మిక విలువలు,సమాజం సేవ, అర్చకుల మధ్య మార్గదర్శకత్వం, సంక్షోభాల పరిష్కార కర్తవ్యాలు---ఇవి అంచనా వేయదగ్గ అంశాలు. ముఖ్యంగా చిలుకూరు బాలాజీ దేవాలయం వంటి ప్రసిద్ధి లభించిన క్షేత్రంలో ప్రధానార్చకుల వంశంతో అతడు కలిపి పర్యవేక్షించిన సేవలు,ఆయన సమాజంతో నిర్మించిన అనుబంధం, ఇతర అర్చకులకు ఇచ్చిన దిశానిర్దేశనలు మనం అధ్యయనం చేసుకోవాలి.సౌందర రాజన్ ఒక అర్చక కుటుంబంలో జన్మించారు.చిన్ననాటి నుండే వేదాధ్యయనం,ఆగమ పూజా క్రమాలు, ఆలయాశ్రమ సంప్రదాయాలపై అవగాహన పెరిగింది.అర్చక సంప్రదాయంలో "ధర్మం ముందుకు" అనే భావాన్ని ఆయన ఒక ఆచరణగా ప్రతిపాదించారు.భక్తి ప్రకటనలే కేవలం పూజా పెద్ద ఉత్సవాలు కాదు; అర్చకులు తమ సేవా విధానంలో మౌన నిబద్ధతను,వినయాన్ని,సమకూరిన సమాజ సేవ భావాన్ని కలిగివ్వాలి అని చెప్పేవారు.ఈ నిబద్ధత విశ్వాసం, ఆచారపరమైన క్రమశిక్షణ,పూజా విధానాల పారదర్శక నిర్వహణ---ఇవి ప్రధాన సూత్రాలు.చిలుకూరు క్షేత్రలో హుండీలు లేని విధానం, ప్రత్యక్ష--పరోక్ష ప్రకటనలకు దూరంగా, భక్తి ప్రధానంగా తప్పకపోయినా ఒక ప్రత్యేక ధోరణిగా ఈ ప్రాంతాన్ని నిలబెట్టింది. ఈ అందాన్ని శాఖలుగా పంపిణీ చేసే కార్యాచరణలో ప్రధానార్చకుల వంశం, ముఖ్యంగా సౌందర రాజన్ వంటి పెద్దలు ముఖ్యపాత్ర పోషించారు. వారు అనేక అర్చకులతో పంచుకున్న శిక్షణ



కార్యక్రమాలు,ఆచార నిర్వహణకు సంబంధించిన శాసనాలు---ఇవి కేవలం పూజామాత్లే కాకుండా, సమాజం పట్ల బాధ్యతను బోధించే గురుత్వాన్ని ఏర్పరచేవి.సౌందర రాజన్ ప్రత్యేకత కూడా ఇక్కడే.ఆయన అర్చక వృత్తిని కేవలం ఒక పనిగా చూడలేదు; అది ఒక జీవనగా భావించారు.ఏ ఆలయంలో కాకుండా, ప్రత్యేకంగా చిలుకూరు వంటి సాంప్రదాయ ప్రతిష్ఠలతో ఉన్న క్షేత్రంలో ఆ ధోరణి మరింత స్పష్టమయ్యింది.ఆయన కుటుంబంలోని ఇతర అర్చకులతో కలిసి నిర్వహించిన శిక్షణ శిబిరాలు, వేద--ఆగమ శాస్త్రాలపై ప్రశ్నోత్తరాలు, పూజా నిబంధనలలో నిష్పక్షపాతత--- ఈ కార్యక్రమాలు సమకాలీన అర్చకులకు ఒక మార్గదర్శకంగా నిలిచాయి.సౌందర రాజన్ ఇచ్చిన మార్గదర్శకత్వం అత్యంత సంబంధితది కేవలం ఆ కుటుంబానికి కాదు; దేశవ్యాప్తంగా ఉన్న అర్చక సమాజానికి. స్వజనులతో, చిన్న అర్చకులతో ఉండే సమస్యలకు ఆయన ఇచ్చిన పరిష్కారాలు ప్రాథమిక సందేశాలు.

**ఉదాహరణకు:** భక్తుల ఆందోళనను అర్థం చేసుకొని, పూజా క్రమాన్ని మరింత సమీకృతం చేయడం, పూజా ఉపకరణాల శుద్ధి నియమాలను క్లుప్తంగా మరియు అందరికీ అర్థమయ్యేలా చేయడం---ఇవి సాధారణంగా పెద్ద సమస్యలు కాకపోయినా,అనేక ఆలయాల్లో అవగాహన లేకపోవడానికి కారణమయ్యే అంశాలు.సౌందర రాజన్ వంటి వ్యక్తులు ఈ చిన్న--చిన్న అనర్థాలపై శ్రద్ధ పెట్టి పరిష్కరించే ప్రయత్నం చేశారు.ఈ ప్రయత్నాలు పర్వదినాల్లో, ప్రధాన పూజా కార్యక్రమాల్లో కాకుండా, నిత్య నిర్వహణలో భక్తులకు ఆశాకిరణంలా నిలిచాయి.ఆధ్యాత్మిక సేవలో సమస్యలు వచ్చినప్పుడల్లా ఆయన సమానత్వ భావంతో స్పందించారు. సామాన్య భక్తుడి ప్రశ్నలను బహుళచర్చల్లో పరిష్కరించారు. అర్చక వర్గం మధ్యలో ఎదురయ్యే అభ్యంతరాలు, ఆచారపరంగా ఏర్పడే సందేహాలు, పూజా విధానాల పునర్నిర్మాణం వంటి అంశాలలో సౌందర రాజన్ నటించిన మండలి పాత్ర విశేషంగా గుర్తించదగినది.ఈ సమకాలీన సంబంధాల పరిష్కారంలో ఆయన వివిధ అర్చకులతో కోలాబరేషన్ చేయడం, ప్రయోజనాలను ఒకే దృక్పథంలో ఏకీకృతం చేయడం---ఇవి ఆయన ప్రత్యేక లక్షణాలు.అర్చకులు సాధారణంగా ఒకే పద్ధతులను పాటిస్తూ సమాజ సేవను చేస్తుంటారు.అయితే సమాజంలో సాంఘిక--ఆర్థిక మార్పులతో ఆలయాల నిర్వహణపై కొత్త పీడలు వస్తున్నాయి.ఈ నేపథ్యంలో సౌందర రాజన్ వంటి ప్రముఖులను అంచనా వేయాలి.ఆయన పూజా నిర్వహణలో పారదర్శకత,సమాజంతో సమన్వయం, అనువర్తన క్రమ పద్ధతులు---ఇవి ఒక పునాది.ఇతర అర్చకులు,ప్రత్యేకంగా యువ అర్చకులు,ఈ పునాదిపై తమ సేవా విధానాలను నిర్మించారు.ఆ విధానం భక్తుల విశ్వాసం,ఆలయ నిర్వహణలో న్యాయపరమైన ప్రమాణాలు,సమాజ బాధ్యత---ఇవి కలిపి ఒక సమగ్ర సేవా ధోరణిని ప్రకటిస్తుంది .సౌందర రాజన్ ఇచ్చిన దారి ప్రయాణంలో చిక్కులు తప్పలేదు. భక్తులు, సమాజం మధ్య సమన్వయ సవాళ్లు, ఆచారపరమైన నిర్దేశాలపై అభిప్రాయ విభేదాలు,పూజా నిర్వహణ లో నూతన పద్ధతుల అవసరం వంటి సమస్యలు ఎదురయ్యాయి.వీటిని ఎదుర్కొని పరిష్కరించిన విధానం-సానుభూతి, వినయం,శాస్త్రపు అవగాహన---ఆ నాలుగు ప్రధాన సూత్రాల ద్వారా సాధించారు. ఇతర అర్చకులు కూడా ఈ సూత్రాలను అనుసరించి సమస్యలను సమాధానమ య్యేలా మార్చుకున్నారు.ఈ ప్రక్రియ కేవలం ఒక ఆలయ క్షేత్ర పరిమితి కాదు; దేశవ్యాప్తంగా ఉన్న సంప్రదా యాల సంరక్షణలో ఒక మార్గదర్శక మయిన ఉదాహరణగా నిలిచి ఉంది.సౌందర రాజన్ మరణంతో ఒక్కటి స్పష్టమైంది: ఈ ప్రపంచం శాశ్వతమైనది కాదు కానీ మన సేవ, మన మార్గం, మన శ్రద్ధ---ఇవి వ్యక్తులదగ్గర ఉన్న విలువలను నిలబెట్టగలవు. చిలుకూరు బాలాజీ క్షేత్రంలో ఈ విలువలు పరిరక్షించబడి, వృద్ధిచేయబడి, భక్తుల జీవితాల్లో స్వతంత్ర భావనగా నిలిచాయి. ఇకపై అర్చకులు, ముఖ్యంగా యువత, ఈ విలువలను తమ సేవా విధానంలో అనుసరించాలి. సౌందర రాజన్ ఇచ్చిన దిశానిర్దేశం,సమస్యల పరిష్కారమార్గాలు , ఆధ్యాత్మిక గౌరవం---ఈ మూడు అంశాలు ఈరోజు అర్చక సమాజంలో కొనసాగుతున్న పునాది.మరణం సమానంగా అందరికీ---కానీ ఒక వ్యక్తి జీవితం నిరూపించిన మార్గం మరణంతో అంతం అవదు. సౌందర రాజన్ వంశపారంపర్య విలువలు, ఆధ్యాత్మిక నిబద్ధత, సమాజ సేవకు ఇచ్చిన ప్రాధాన్యత---ఇవి ఆయనే పునాది.ఈ పునాది మరింత సుదీర్ఘంగా ,మరింత ఆదర్శంగా కొనసాగుతుంది. సౌందర రాజన్ జీవితం,ఆయన సేవలు, మార్గదర్శకత్వం,సమస్యల పరిష్కార విధానం---ఈ అంశాల సమగ్ర విశ్లేషణ నుండి సమాజం తేలికగా నేర్చుకోగల ముద్రలు ఉన్నాయి. ఈ ముద్రలు సమాజ సేవలో మరింత ఉన్నతస్థాయికి నడిపించగలవు అని మనం నమ్మాలి.

# రక్త క్యాన్సర్ కేసులకు అత్యాధునిక వైద్య సేవలతో చికిత్స

## -యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ మెడికల్, హీమటో ఆంకాలజిస్ట్ వంశీ కృష్ణ రెడ్డి




**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 27 :** రక్త క్యాన్సర్ కేసులకు నిపుణులైన వైద్య బృందాల ద్వారా అత్యాధునిక వైద్య సేవలతో చికిత్సను అందిస్తున్నట్లు హైదరాబాద్ లోని మలక్పేట్ యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ మెడికల్, హీమటో ఆంకాలజిస్ట్ వంశీ కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం నిరుపేదలకు హైదరాబాద్ లోని మలక్పేట్ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మెడికల్, హీమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ జి. వంశీ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యంగా అత్యంత ప్రమాదకరమైన రక్త క్యాన్సర్ వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. మనుషుల్లో తీవ్రమైన ప్లేట్లేట్ లోపంతో రక్త క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. దీనిని సకాలంలో గుర్తించి తక్షణమే చికిత్స అందించని పక్షంలో తీవ్రమైన రక్త స్రావాలు, సంక్రమణలు, అవయవ వైకల్యం వంటి ప్రాణాంతక సమస్యలు ఏర్పడే అవకాశం ఉంటున్నారు. నివారణ కోసం ఆధునిక ఆంకాలజీ, హీమటాలజీ చికిత్సలతో, ప్రోటోకాల్ ఆధారిత కెమోథెరపీ ద్వారా జబ్బును నయం చేయవచ్చునన్నారు. ఇటీవల కాలంలో జగిత్యాలకు చెందిన యువరోగి అత్యంత ప్రమాదకరమైన రక్త క్యాన్సర్తో బాధపడుతూ మలక్పేట్ యశోద ఆసుపత్రి వైద్యులను ఆశ్రయించారన్నారు. వైద్యులు సమయానికి ఇండక్షన్, కన్సాలిడేషన్ కెమోథెరపీతో పాటు సమగ్ర సహాయక చికిత్సల ద్వారా రోగి ప్రాణాలు కాపాడి విజయం సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో మలక్పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, డిప్యూటీ జనరల్ మేనేజర్ లక్ష్మణ శ్రీకాంత్, సీనియర్ మేనేజర్ వాసుకిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రక్తదానం చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు వంశీ పిట్టల



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్ర నికి చెందిన జెల్లా సంతమల్లు అనే వ్యక్తికి కాలి గాయానికి అత్యవసరంగా సర్జరీ చేయాలని డాక్టర్ సుచనతో అసుపత్రి లో అడ్మిట్ కాగ సదరు వ్యక్తి కి ఎబింవిఈ రక్తం కావాలని సాయి సంజీవని హాస్పిటల్ వారు తెలపగా, మిత్రుడి ద్వారా విషయంతెలుసుకొని వెంటనే సమయానికి అక్కడికిచేరుకొని అతి అరుదుగా దొరికే ఎబింవిఈ రక్తాన్ని ఇబ్రహీంపట్నం కు చెందిన కాంగ్రెస్ నాయకుడు వంశీ పిట్టలశుక్రవారం అందించారు.ఆ కుటుంబానికి ధైర్యంచెప్పి, రక్తదానంచేసిన వంశీ పిట్టల ఆ కుటుంబసభ్యులు,బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. సేవాకార్యక్రమాల్లో ఎప్పుడూ చురుగ్గాపాల్గొనే వంశీని పలువురు ప్రశంసించి అభినందించారు.

# వైభవంగా లక్ష్మి వెంకటేశ్వస్వామి జాతర



**చురకలు విలేకరి,మల్లాపూర్,ఫిబ్రవరి 27 :** మండలంలోని రాఘవపేట గ్రామంలో శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి జాతరోత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారి కల్యాణంలో భాగంగా జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేకపూజలు చేపట్టారు.భక్తులుస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేసి మొక్కులను చెల్లించుకున్నారు. కల్యాణంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐసిఏఐ అధ్యక్షునిగా శేఖర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 27 :** ఐసీఏఐ కరీంనగర్ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సిఏ జి.ఆనంద్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఐసిఏఐ కరీంనగర్ శాఖ అధ్యక్షునిగా శేఖర్ రెడ్డి ఎన్నికయ్యారని తెలిపారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు నేడు పదవి బాధ్యతలను అప్పగిస్తామని, ముఖ్య అతిథిగా ఎస్ఐఆర్సి చైర్మన్ ముప్పాల సుబ్బారావు హాజరవుతారని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 27 :** ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం శుక్రవారం భూమి పూజ చేశారు. పదవ వార్డుకు చెందిన తరాల లక్ష్మి, వేముల రమకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా పదవ వార్డు కౌన్సిలర్ సంగి ఆనంద్ భూమి పూజ చేశారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని సంగి ఆనంద్ తెలిపారు. లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ జింజర్ కానీ సువర్ణ, లబ్ధిదారులు, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# వారు ప్రాణాలర్పిస్తూ ఆరుగురికి పునర్జన్మ నిచ్చారు

**-బ్రెయిన్ డెడ్‌తో అవయవాల దానం**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 27 :** ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో బ్రెయిన్ డెడ్‌కు గురైన ఇద్దరి కుటుంబసభ్యులు వారి అవయవాలను దానం చేసి ఆరుగురికి పునర్జన్మ ప్రసాధించించారు. వివరాల్లోకి వెళితేజగిత్యాలజిల్లా రాయికల్‌కు చెందినచొప్పదండినర్సయ్య 67,ఫిబ్రవరి 23న మార్నింగ్ వాక్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా వెనుకనుండి ద్విచక్ర



వాహనం ఢీకొనడంతో రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయం కాగా హైదరాబాద్ ఆసుపత్రికి తరలించగా బ్రెయిన్ డెడ్ అయి నట్లు వైద్యులు తెలుపడంతో ఆయన భార్య ఆండాలు, కుమారుడు సురేష్‌లు అవయవదానం చేయడానికి అంగీకరిం చారు. అలాగే ఆసిఫాబాద్ జిల్లా జన్కాపూర్‌కు చెందిన సృజన 34,ప్రమాద వశాత్తు అనారోగ్యానికి గురై హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ కావడంతో ఆమె భర్త గుండునాగరాజు అవయవ దానం చేయడానికి అంగీకరించడంతో జీవందాన్ తెలంగాణ ప్రభుత్వ ఉచిత అవయవాల మార్పిడి సంస్థ వారు నర్సయ్య కు చెందిన లివర్ 1,లంగ్ 1. సృజన కు చెందిన కిడ్నీలు 2, లివర్ 1,లంగ్ 1.అవయవాల ను సేకరించి అత్యవరమైన 6గురికి ఈ అవయవాల ను మార్పిడి చేసి పునర్జన్మ ప్రసాధించినట్లు ప్రకటించారు. బ్రెయిన్ డెడ్ అయి వారు ప్రాణాలర్పిస్తూ 6 గురికి పునర్జన్మ ప్రసాధిస్తూ చూపిన మానవత్వం సమాజానికే ఆదర్శమని, ఆప్రాణదాతల కుటుంబాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# 12వ వార్డులో పడకేసిన పారిశుధ్యం

**-అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం**
**-నరకాప్రాయంగా జీవనం సాగిస్తున్న వార్డు ప్రజలు**

**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 27 :** మున్సిపాలిటీ పరిధిలోని 12వవార్డులో పారిశుధ్యం పడకేసింది. వార్డులోని ఖాళీ ప్లాట్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో స్థానిక ప్రజలు తీవ్రఇబ్బందులు



ఎదుర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల వార్డు అంతా దుర్వాసనతో నిండిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపైనే కాకుండా, పక్కనే ఉన్న ఖాళీ ప్లాట్లలోకి చేరుతోంది. దీనివల్ల ఆ ప్రాంతమంతా మురుగు కుంటలా మారింది. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో ఇవి దోమలకు, విష కీటకాలకు నిలయంగా మారుతాయని, నిలిచిపోయిన మురుగు నీటి వల్ల వెలువడుతున్న తీవ్ర దుర్వాసనతో చుట్టుపక్కల ప్రజలు ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. చిన్నపిల్లలు, వృద్ధులు అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని వారు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వార్డు కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, ఖాళీ ప్లాట్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించాలని వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనం దేశ భవిష్యత్తుకు పెట్టుబడి

**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 27 :** విద్యావ్యవస్థను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ ప్రభుత్వానికి అందించిన ఎడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ 2026 సుదీర్ఘ రిపోర్టులో ఉపాధ్యాయుల వేతనాలు మార్కెట్ ప్రమాణాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయని అనడం అనుచితమైందని, వాస్తవాలకు విరుద్ధమైందని పిఆర్టియూ టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు అన్నారు. శుక్రవారం కథలాపూర్ మండల ప్రాథమిక పాఠశాల తక్కల్లపల్లి ప్రధానోపాధ్యాయులు గుర్రాల భారతి చంద్రశేఖర్ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా



హాజరై వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే వ్యక్తులు బాధ్యత వారి భుజాలపై ఉంటుంది అలాంటి మహోత్తర సేవ చేస్తున్న ఉపాధ్యాయుల జీతాలను ఎక్కువగా పేర్కొనడం వారి కృషిని తక్కువ చేసి చూపించే ముఖ్య ప్రయత్నం అవుతుందన్నారు. జీతాలు అనేవి సాధారణంగా ధరల పెరుగుదలకు అనుగుణంగా సవరించబడతాయి నిత్యావసర వస్తువుల ధరలు వసతి ఖర్చుల వంటి అంశాలు పెరుగుతున్నప్పుడు ఉద్యోగుల జీవన వ్యయం కూడా పెరుగుతుందని, అందువల్ల జీతాల సవరణ చేయడం సహజమైన పరిపాలన ప్రక్రియ ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల జీతాలను అత్యధికంగా పేర్కొంటూ రిపోర్టు ఇవ్వడం సమచితం కాదన్నారు. వాస్తవ పరిస్థితులను బాధ్యతలను అర్హతలను పరిగణలకు తీసుకొని వాక్యంగా భావించవచ్చన్నారు. అనంతరం గుర్రాల భారతి సేవలను కొనియాడి ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహేష్, తక్కలపల్లి గ్రామ సర్పంచ్ రాజ గంగారం, మండల విద్యాధికారి నరేష్, పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు ధరమ్ దీప్, హరినాథ్, వాజిద్, ప్రసన్న, దీప్తి, ప్రసన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్,ఎస్ ఆర్ ఓలకు ఘనంగా సన్మానం

**చురకలు విలేఖరి,హుజురాబాద్, ఫిబ్రవరి, 27 :** హుజురాబాద్ పట్టణంలోని ఏక్ మినార్ మస్జిద్ లో హుజూరాబాద్ పట్టణంలో విధులు నిర్వహిస్తున్న హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ మరియు సబ్ రిజిస్ట్రార్ ఇంతియాజ్ లను రంజాన్ మాసం సందర్భంగా నమాజ్ కొరకు మొదటి సారి ఏక్ మినార్ మజీద్ కి విచ్చేసినందుకు ఏక్ మినార్ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో శు



క్రవారం నాడు సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జామే మస్జిద్ ఈద్గా & ఖబ్రస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్,ఏక్ మినార్ మజీద్ అధ్యక్షులు మహమ్మద్ జలాలోద్దీన్ అక్బర్,17వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ ఖాలీక్, నవాబ్ ఖాన్,దులేపాషా, మతగురువును షేక్ నయీం, ముజామిల్,రహీం,ఖాజా, ఖాజాపాష, చాంద్,అజ్జు,జలీల్,నూర్, తాజ్, మున్వర్ ఖాన్,ఆబిద్,మత గురువులు తదితరులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## క్రికెట్ టీం సభ్యులకు జెర్సీల వితరణ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తు న్న క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా ఎండపల్లి పిఏసిఎస్ మాజీ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొ ని రాజక్కపల్లి క్రికెట్ టీం కు రూ, 5 వేల విలువ చేసే జర్సీలను వెల్గటూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేరుగు నరేష్ గౌడ్ శుక్రవారం పంపిణి చేశారు. వెల్గటూర్ మండల కేంద్రంలోనిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు విశేష స్పందన లభిస్తుందని నిర్వహణకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సహాయసహకారాలుఅందిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని,ఓటమి గెలుపుకు నాందీగా బావించి స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు వెళ్లకుండా చరవాణిల వాడకం తగ్గించి, వారిలోని క్రీడా ప్రతిభా నైపు ణ్యాలను వెలికి తీసేందుకే ఈ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసినట్లు నరేష్ గౌడ్ తెలిపారు. ఈ టోర్నమెంట్ కు గ్రామ సర్పంచ్ బండమీది కవితగోపి, క్రీడాభిమాని బండారి రాజేందర్ సహాయ సహకారలతో ముందు కు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సంతోష్, గోపతి నరేష్, వడుకాపురం రాజు,సాగని శ్రీనివాస్ ప్రశాంత్, పత్తిపాక మనోహర్,పత్తిపాక సురేష్, దోరిశెట్టి సురేష్, పోతురాజుల శేఖర్, ప్రశాంత్,లసెట్టి మహేష్, శేఖర్,శ్రీకాంత్,రాజు, శ్రీకాంత్, తిరుపతి ,అజయ్ ,సంజీవ్ క్రికెట్ టీమ్ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**



**చురకలు విలేకరి, బీర్‌పూర్, ఫిబ్రవరి 27 :** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అన్నారు. శుక్రవారం బీర్ పూర్ మండలంలోని భూభారతి సర్వే కార్యక్రమంలో అధికారులతో కలసి హజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ రైతుల భూ సమస్యలను ఆమె విని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంగేళ గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను, తుంగూరు కెజిబివి పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని, వంటగదిని ఎప్పటికప్పుడు శుభ్రంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో మధుసూదన్,తహసీల్దార్ సుజాత,డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాహుల్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## చిరుతల మహాభారత నాటక ప్రదర్శకు వెల్గటూర్ ఎస్సైకి ఆహ్వానం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపేట గ్రామంలో మార్చి 01 నుండి ప్రదర్శించే శ్రీ చిరుతల మహాభారత



నాటక ప్రదర్శన కు గాను వెల్గటూర్ ఎస్ ఐ ఉదయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుక్రవారం కొత్తపేట గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ బొమ్మరవేణి రాజేశం ఆధ్వర్యంలో నాటక కళాకారులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ గోనె గంగారెడ్డి,నక్క యాదగిరి చొప్పదండి గంగమ్మ, గౌరయ్య మండల విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులు శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న శ్రీధర్ బాబు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 27 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముస్లింల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారు అని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎం ఏ రఫీక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి శ్రీధర్ బాబు చెరువుతో కమాన్ పూర్ మండలం లోని గుండారం మహమ్మదీయ జామా మస్జిద్ కు పది లక్షల రూపాయలు, రొంపి కుంట నురాని మస్జిద్ కు 10 లక్షల రూపాయలు, కమాన్ పూర్ లోని కబ్రిస్తాన్ కు 20 లక్షల రూపాయలు, కమాన్ మస్జిద్ కు 10 లక్షల



రూపాయలు మంజూరు చేయించారు. దీంతో శ్రీధర్ బాబు చిత్రపటానికి కమాన్ పూర్, గుండారం, రొంపి కుంట గ్రామాల్లోని జామా మస్జిద్ ల వద్ద మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి ముస్లింలు పాలాభిషేకం శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా కమాన్ పూర్ జామా మజీద్ సదర్ సయ్యద్ అన్వర్ తో పాటు ముస్లింలు మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్ కమాన్ పూర్ గ్రామ ముస్లిం మైనార్టీ కమిటీ వైస్ ప్రెసిడెంట్ రఫిక్ అహ్మద్ ఖాన్ అబ్దుల్ ఖాలీక్ మాజీ కోఆప్షన్ మహమ్మద్ ముస్తాక్ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ సయ్యద్ ఇక్బాల్ పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్ లల్లూ, మహమ్మద్ షౌకత్ ఖాన్ ,ముజాహిద్, మహమ్మద్ తాజ్ ,తాజ్ బాబా, కలీం అలాగే గుండారంలో ఏం ఏ రఫీ ,మతిన్ ఖాన్, హసన్, షేరు, జమీల్, అత్తర్ బాబా, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 27 :** రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో గల సుప్రసిద్ధ శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవ బ్రహ్మోత్సవాములకు ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ చైర్మన్ కోరికల సత్యనారాయణ గౌడ్, ఆలయ అర్చకులు రుద్రభట్ల జయంత శర్మ ఆలయ ఈవో రాజ్ కుమార్ తెలిపారు. మార్చి 1న తేదీల్లో శ్రీవారి కల్యాణోత్సవ బ్రహ్మోత్సవాలు



2వ తేదీన శ్రీవారి కల్యాణ మహోత్సవములు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మార్చి 2వ తేదీన రథోత్సవం జరుగునని పేర్కొన్నారు. ధర్మకర్త మండలి సభ్యులు చింతల రాజిరెడ్డి ధర్మకర్త నరేండ్ల శ్రీనివాసరావు ధర్మకర్త జనగామ హేమలత ధర్మకర్త మాటూరి సమ్మయ్య ధర్మకర్త రేగుంట్ల రవి మరియు గ్రామ ప్రజలు తమ వంతుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. గోదావరిఖని నుండి పూర్తిస్థాయిలో బస్సు సౌకర్యం కలదని తెలిపారు.

# హుజురాబాద్‌లో డంప్ యార్డ్ వద్దు

### -హుజురాబాద్లో బీజేపీ నిరసన

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఫిబ్రవరి 27 :** హుజురాబాద్ పట్టణంలో డంపు యార్డ్ ప్రతిపాదనను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ కూడలి వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీగా నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు మాట్లాడుతూ డంప్ యార్డ్ ప్రతిపాదన ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పూర్వ కరీంనగర్, వరంగల్ జిల్లాలోని అన్ని




మున్సిపాలిటీల నుండి చెత్తను ఇక్కడికి తరలిస్తే కాలుష్యం పెరిగి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురు అవుతాయని, అంటువ్యాధులు వర్షాకాలంలో ప్రబలుతాయని అన్నారు. వ్యవసాయ భూములు కాలుష్యానికి గురవుతాయని, రైతులు కూడా ఇబ్బంది పడతారని అన్నారు. డంప్ యార్డు విరమించు కోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, పట్టణ మాజీ ఫ్లోర్ లీడర్ పైళ్ల వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు కొ లుగూరి సుమలత సుమన్ అనురాగ్ రోహిత్ లక్ష్మిదుర్గ జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ బిజెపి సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్ తిప్పబత్తిని రాజు యాంసాని శశిధర్ అంకతి వాసు దామెర అనురాగ్ కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్ బోరగాల సారయ్య పవన్ కుమార్ కురిమిళ్ల శ్రీధర్ మోటపోతుల రాకేష్ ఎర్ర శ్రీధర్ కుత్తడి కుమారస్వామి ఇల్లందుల ప్రణీత్ కొలుగురి శిరీష అనిల్ పదారి సుమన్ బొడిగే రాద సుదర్శన్ గొట్టే రవీందర్ అయిత సందీప్ భీమాజు వెంకట్ బండి సాయి కృష్ణ రాజేష్ ఖన్నా నీలం రవీందర్ కుసుమ సమ్మయ్య తిప్పబత్తిని రాజేందర్ తూర్పాటి రాజశకర్ రామ్ చంద్రం పురాణం శ్రీనివాస్ పర్థం విజయ్ సురేష్ అనిల్ సాగర్ వివిధ మోర్చ నాయకులు శక్తి కేంద్ర ఇంచార్జులు బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి అత్యుత్తమ ర్యాంకులు సాధించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పాలకుర్తి) ఫిబ్రవరి 27 :** ప్రతి విద్యార్థి అత్యుత్తమ ర్యాంకులు సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని యూనివర్సల్ ఐఐటి పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ అన్నారు. పాలకుర్తి మండలం జీడీ నగర్ యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్ సూచించారు. శుక్రవారం స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం రంగురంగుల అలంకరణలతో కళకళలాడింది. వీడ్కోలు సభలో విద్యార్థులు తమ సీనియర్లకు శుభాకాంక్షలు తెలుపుతూ పాటలు, నృత్యాలు ప్రదర్శించారు. పదో తరగతి విద్యార్థులు కూడా తమ అనుభవాలను పంచుకుంటూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కొంతమంది విద్యార్థులు భావోద్వేగానికి లోనై కన్నీటి పర్యంతమయ్యారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు భవిష్యత్తు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆశీర్వదించారు.

## హుజురాబాద్ ఎంఈఓగా విడపు శ్రీనివాస్

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఫిబ్రవరి 27 :** హుజురాబాద్ మండల విద్యాధికారిగా విడపు శ్రీనివాస్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంఈవోగా పనిచేసిన భూపతి శ్రీనివాస్ వేరేచోటికి బదిలీ అయ్యారు. మండలంలోని సిర్సపల్లి జిల్లా పరిషత్తు ఉన్న పాఠశాల లో



గెజిటెడ్ హెచ్‌ఎంగా పనిచేస్తున్న విడపు శ్రీనివాస్ ను ఎంఈవో నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండలంలో విద్యా భివృద్ధి కోసం అందరినీ సమన్వయం చేస్తూ విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. మండలంలో ఉత్తీర్ణత శాతం పెరగడానికి అందరి సహకారం తీసుకుంటానని ఆయన తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన ఎంఈవో విడుపు శ్రీనివాస్ ను భూపతి శ్రీనివాస్, కేతిరి నరసింహారెడ్డి,కే శ్రీనివాస్ రెడ్డి, కట్టా రవీంద్ర చారి,మండలంలోని ఉపాధ్యాయ సంఘం నాయకులు పి. ఆదర్శన్ రెడ్డి,టీ.మాధవరావు, భాగ్యరేఖ, ఈశ్వర్ రెడ్డి, రాజేందర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శోభారాణి, కైరునిసా బేగం, ప్రదీప్, తిరుమల, అనురాధ, సంజీవరెడ్డి, చిరంజీవి, పరాంకుశం వెంకటేశ్వర స్వామి, పి ఆర్ శ్రీనివాస్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరెం సంజీవరెడ్డి, నాయకులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బద్దుల రాజ్ కుమార్,కామని రవీందర్, పి కిరణ్ కుమార్,మాడిశెట్టి ప్రసాద్, పిల్లల సతీష్,తిరుపతి యాదవ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.

## సర్పంచుల పోరం ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 27 :** అక్కన్నపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా భూక్య కృష్ణ నాయక్ మైసమ్మవాగు తండా గ్రామపంచాయతీ గోవర్ధనగిరి సర్పంచ్ పెండ్యాల రమ గారిని ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకోవడం జరిగినది. ప్రధాన కార్యదర్శిగా రేగొండ సర్పంచ్ ఓనష్ గారిని. ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంతక పేట సర్పంచ్ సృజన్ కుమార్. కపూర్ నాయక్ తండ సర్పంచ్ మణమ్మ కనుక నాయక్. కట్కూరు సర్పంచి బాలరాజు కేశనాయక్ తండా సర్పంచ్ సులోచన దేవన్ నాయక్ రేగొండ సర్పంచ్ ఒనష్ జనగామ సర్పంచ్ ఈశ్వర్ మల్చేరు తండ సర్పంచ్ మహేందర్ నాయక్ పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సర్పంచ్‌లం దరికీ ఆరోగ్యం మరియు జీవిత బీమా సౌకర్యాలని కల్పించే రకంగా సర్పంచుల హక్కులకై పోరాడుతానని ఏ సర్పంచ్కి ఆపద వచ్చినా కష్టం వచ్చినా ముందుంటానని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కొట్లాడి నిధులను తెప్పిస్తానని తెలియజేయడం జరిగినది.

## దేవాలయానికి కుర్చీలు అందజేసినందుకు ధన్యవాదాలు




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 27 :** మంథని మండలం కన్నాల శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కుర్చీలు అందజేసిన భక్తులకు సర్పంచ్ గుడిసె గట్టయ్య ధన్యవాదాలు తెలిపారు. శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంథనికి చెందిన సువర్ణ శ్రీపాదు వారి అన్నయ్య అయినా కీర్తిశేషులు సువర్ణ శ్రీనివాస్(చిక్కు) కన్నాల వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు 22 వేల ఐదు వందల విలువైన 50కుర్చీలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గుడిసె గట్టయ్య యాదవ్ మాజీ సర్పంచులు బెల్లంకొండ పుల్లారెడ్డి పోయిల రాజయ్య రెడ్డి సంఘ అధ్యక్షుడు చిదురాల సురేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఉడత పర్వతాలు యాదవ్ రమేష్ రెడ్డి వెంకటరెడ్డి ముసుకుల విశ్వంభర్ రెడ్డి ముసుకుల జగ్గారెడ్డి మరియు ఆలయ ప్రధానార్చకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కడిగిన ముత్యంలా తీర్పు ఉంటుందని ఆనాడే చెప్పిన కే.సీ.ఆర్

**-ఇప్పుడు తీర్పు అలానే వచ్చింది**

**-మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 27 :** ఢిల్లీ మద్యం కేసులో కడిగిన ముత్యంలా తీర్పు ఉంటుందని ఆనాడే చెప్పిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే.సీ.ఆర్.ఇప్పుడు తీర్పు అలానే వచ్చింది.రాజకీయ ప్రయోజనాల కోసం,ప్రత్యర్థులను అణచివేయడమే లక్ష్యంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అల్లిన కుట్రలు ఒక్కొక్కటిగా వీగిపోతుండటం హర్షించదగ్గ విషయం.అరవింద్ కేజ్రీవాల్,మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత వంటి నాయకులపై మోపిన అక్రమ కేసులు కేవలం రాజకీయ కక్షతో కూడుకున్నవని కోర్టు తీర్పుల ద్వారా స్పష్టమవుతోంది.ట్రయల్ కోర్టు విచారణ చేయడానికి కూడా ఈ కేసులో సాక్ష్యాలు లేవని మొదటి దశల్లోనే డిశ్చార్జ్ చేయడం సంతోషం. కేంద్ర ప్రభుత్వం,ముఖ్యంగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి.ఎటువంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం రాజకీయంగా బద్నాం చేయడమే ధ్యేయంగా ఈ కేసులు మోపబడ్డాయి. దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన నాయకులను ఇబ్బంది పెట్టాలని చూసిన శక్తులకు ఇది గొడ్డలిపెట్టు.ఎన్ని కుట్రలు చేసినా,ఎంతటి దుష్ప్రచారం చేసినా చివరికి సత్యమే జయించింది. ఇది కేవలం వ్యక్తుల విజయం కాదు, భారత రాజ్యాంగం పట్ల నమ్మకాన్ని పెంచే న్యాయ విజయం.బిఆర్ఎస్ పార్టీని,ఆ పార్టీ నాయకత్వాన్ని అభాసుపాలు చేయాలని చూసిన కుతంత్రాలన్నీ పటాపంచలయ్యాయి.

# నకిలీ పత్రాలతో భూకబ్జా - ఇద్దరి అరెస్ట్, రిమాండ్



**కరీంనగర్ (కొత్తపల్లి) ఫిబ్రవరి 26 :** నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి అక్రమంగా భూమిని విక్రయించిన కేసులో ఎలగందల్ సయీద్‌తో పాటు మరో వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. నగర శివారులోని రేకుర్తి పరిధిలో చోటుచేసుకున్న ఈ భూకబ్జా ఉదంతం స్థానికంగా సంచలనం సృష్టించింది.

**కేసు వివరాలు :**

పోలీసుల కథనం ప్రకారం.. రేకుర్తి పరిధిలోని సర్వే నెంబర్ 49లో గోవర్ధన్ అనే వ్యక్తికి చెందిన 343 గజాల స్థలం ఉంది. బాధితుడు ఈ భూమిని 2002లో కొనుగోలు చేశారు. అయితే, ఈ భూమిపై కన్నేసిన ఎలగందల్ సయీద్, సదరు స్థలానికి సంబంధించి రేకుర్తి గ్రామ పంచాయతీ నుండి అనుమతులు పొందినట్లుగా నకిలీ పత్రాలను సృష్టించారు.ఆ నకిలీ పత్రాల ఆధారంగా భూమిని కబ్జా చేయడమే కాకుండా,దానిని ఇతరులకు విక్రయించి నగదు వసూలు చేశారు.ఈ అక్రమ విక్రయానికి సంబంధించి నకిలీ పత్రాలపై సాక్షి సంతకం పెట్టిన జమియతుల్ అహిళే హదీస్ జిల్లా బాధ్యుడు అబ్దుస్ సమీ పాత్రను కూడా పోలీసులు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు,ప్రధాన నిందితుడు ఎలగందల్ సయీద్ సాక్షిగా సహకరించిన అబ్దుస్ సమీలను అరెస్ట్ చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా, గౌరవ న్యాయమూర్తి వారికి 14రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. భూకబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సీఐ హెచ్చరించారు. ఈ కేసులో మరికొందరి ప్రమేయంపై కూడా విచారణ జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# సంత్ రవిదాస్ ఉద్యమ కవి,ఆధ్యాత్మికవేత్త,సామాజిక సంస్కర్త



**చురకలు విలేఖరి,కరీంనగర్, రూరల్,ఫిబ్రవరి, 27 :** సమరసతా మూర్తుల క్యాలెండర్, సంత్ రవిదాస్ పుస్తకావిష్కరణ సందర్భంగా సామాజిక సమరసత బాధ్యులు రమేష్ రెడ్డి ,పుల్లూరి రామారావు,సంత్ రవిదాస్ 15-16వ శతాబ్దపు గొప్ప భక్తి ఉద్యమ కవి,ఆధ్యాత్మికవేత్త,సామాజిక సంస్కర్త అని సామాజిక సమరసత తెలంగాణ ప్రాంత బాధ్యులు పుల్లూరి రామారావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి కొనియాడారు.సంత్ రవిదాస్ 650వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సమరసతామూర్తుల క్యాలెండర్, సంత్ రవిదాస్ యొక్క పుస్తకావిష్కరణ కార్యక్రమం శుక్రవారం రోజున కరీంనగర్లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ కాశీలో చర్మకారుల కుటుంబంలో జన్మించిన సంత్ రవిదాస్ ముఖ్యంగా కులం,మతం,లింగ బేధాల ను వ్యతిరేకించారని,మనుషులందరూ సమానమని,తన భక్తి గీతాలు,అద్వైత బోధనలతో,భగవంతుడు ఒక్కడే అని సమానాత్వాన్ని బోధించారన్నారు.సంత్ రవిదాస్ రాసిన భజనలు,శ్లోకాలు, సిక్కుల పవిత్ర గ్రంథం గురు గ్రంధ్ సాహిబ్‌లో చోటు చేసుకున్నాయన్నారు. భక్తితోనే దేవుణ్ణి చేరుకోవచ్చనీ సంత్ రవిదాస్ అనేక భక్తి గీతాలు, ఆధ్యాత్మిక కవిత్వం భక్తి ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు.మనలోనే దేవుడు ఉన్నాడని ఆయన చాటి చెప్పారని,ఆయన బోధనలు నేటికీ ప్రజలను ప్రేరేపిస్తున్నాయన్నారు. రవితేజ జయంతిని మాఘ పౌర్ణమి రోజున ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి తెలంగాణ ప్రాంత భాద్యులు పుల్లూరి రామారావు పురుషోత్తం దావు సంతోష్ కుమార్,చంద్రగిరి సత్తయ్య,దొంతుల మల్లేశం,దొంతుల శ్రీనివాస్, దేవరకొండ సునీల్,సుందరగిరి సందీప్, దేవరకొండ నరేష్ బాబు,దేవరకొండ చంద్రమోహన్ అలిసేరి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ లక్ష్మిని సన్మానించిన మాజీ మంత్రి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 27 :**

జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు అరవ లక్ష్మి రాజు కౌన్సిలర్ గా ఎన్నికైన సందర్భంగా శు క్రవారం వారిని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. కౌన్సిలర్ గా ఐదేళ్ళు ప్రజా సంక్షేమం, వార్డ్ అభివృద్ధికి పాటుపడాలని జీవన్ రెడ్డి కౌన్సిలర్ అరవ లక్ష్మి ఏసిఎస్జుకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎలగందుల చంద్ర శేఖర్, మోతే వార్డు మెంబర్ భగవంతు, మాజీ ఎంపీపీ రమేష్ బాబు, మాజీ సర్పంచ్ అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని,పోలీసు కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ చిత్ర మిశ్రా





**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 27 :** కరీంనగర్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన చిత్ర మిశ్రా, గురువారం జిల్లా జడ్జి శివకుమార్‌ను, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిసి,మొక్కను అందజేశారు .జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం, జిల్లా యంత్రాంగం మరియు పోలీస్ శాఖల మధ్య సమన్వయం పెంపొందించుకోవడంలో భాగంగా ఈ భేటీ జరిగింది.ఈ సమావేశంలో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, తాజా పరిస్థితులు మరియు ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై కలెక్టర్, సీపీలు క్లుప్తంగా చర్చించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా భద్రత కోసం రెవెన్యూ మరియు పోలీస్ శాఖలు పరస్పర సహకారంతో పనిచేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

# కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి

**-కార్పొరేటర్ మందల రమా కిషన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 27 :** కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని శుక్రవారం రోజున అర్జి2 ఏరియా జనరల్ మేనేజర్ కి వినతి పత్రం అందించారు. ఈ మేరకు కార్పొరేటర్ మాట్లాడుతూ ఎనిమిదో కాలనీలోని కార్మిక కుటుంబాలకు సరఫరా చేసే తాగునీటిలో అంతరాయం ఏర్పడడమే కాకుండా దుర్గంధ పూరితమైన డ్రైనేజీ నీరు సరఫరా కావడం వల్ల కార్మిక కుటుంబాలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రాబోయే వేసవి తీవ్రత వలన నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్యామ ఏర్పాట్ల ద్వారా కార్మిక కుటుంబ సభ్యులకు సురక్షిత త్రాగునీరు ప్రతిరోజు సరఫరా చేయాలని , 16 డివిజన్లో ఉన్న బోర్ వెల్ అన్నింటిని వెంటనే రిపేర్ చేయాలని జిఎం ని వినతిపత్రం ద్వారా కోరడం జరిగింది. అలాగే రాబోయే ఉగాది పండుగకు 8వ కాలనీ మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా పోచమ్మ తల్లిఅమ్మవారికి బోనాలు సమర్పించే కార్యక్రమం ఉంటుంది కావున వీలైనంత త్వరగా 16 వ డివిజన్ పరిధిలో గల పోచమ్మ తల్లి ఆలయ ప్రహరీ గోడ మరమ్మత్తులు మరియు సున్నం వేయాలని ఈ సందర్భంగా జిఎం ని కోరారు. జిఎం స్పందించి త్వరలోనే సమస్య పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో కటకం సతీష్, ఆకుల నవీన్, అవనిగంటి శ్రావణ్, గుమ్మడి రామ్ చరణ్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# బాధ్యతగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

**-డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి**

**-అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం**

**-మద్యం సేవించి డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, ఓవర్ స్పీడ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్‌కు పాల్పడితే కఠిన చర్యలు**

**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 27 :** రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన “అరైవ్ ఆలైవ్” కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున ఎల్లారెడ్డిపేట పోలీస్ వారి ఆధ్వర్యంలో అశ్విని హాస్పిటల్స్ సహకారంతో మండల పరిధిలోని వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈవైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై శిబిరాన్ని ప్రారంభించి,అవసరమైన డ్రైవర్లకు ఉచిత కళ్లద్దాలు,మందులు అందజేశారు. ఈ సందర్భంగాజిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.మాట్లాడుతూ...డ్రైవర్ల భద్రతే ప్రజల భద్రతని,ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని,ప్రతి వాహనాదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. దీర్ఘకాలం వాహనాలు నడిపే డ్రైవర్లు కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్పష్టమైన చూపు లేకపోవడం కూడా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని ,ద్విచక్ర వాహనం నడిపే సందర్భల్లో తప్పక హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు అలసటగా ఉన్నప్పుడు వాహనాన్ని పక్కన ఆపి విశ్రాంతి తీసుకోవాలని,ప్రతి మూడు నెలలకొకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని,అన్ని మండల కేంద్రాల్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా ఎస్పీ అశ్వినిహాస్పిటల్ యాజమాన్యానికి ,డాక్టర్ అభినయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ పాల్గొని ప్రసంగించారు,ఏ ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి , సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి ఎస్.ఐ లు రాహుల్ రెడ్డి, లక్ష్మణ్, సిబ్బంది వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.



# కోఆప్షన్ సభ్యులుగా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలకు అవకాశం కల్పించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 27 :** మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలకు అవకాశం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బాగోజి ముఖేష్ ఖన్నా శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన కాంగ్రెస్ సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రజల్లోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ విజయాలలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని, కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తల శ్రమను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వపరంగా నియమించే నామినేటెడ్ పదవులలో కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలకు పదవులు కల్పిస్తుందని, జగిత్యాలలో మున్సిపల్ కోఆప్షన్, ఇతర నామినేటెడ్ పదవులలో సేవాదళ్ కార్యకర్తలకు అవకాశం కల్పించే విధంగా సహకరించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్.సంజయ్ కుమార్లను కోరారు. ఈ కార్యక్రమంలో ద్యావనపల్లి రాజేందర్, నాగ భూషణం, గంగాధర్, జగదీశ్వర్, రాహుల్, వాజీద్,అఫ్రోజ్, షాకీర్, రనవ్ తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన మంత్రి వివేక్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మందమర్రి) ఫిబ్రవరి 27 :** బిఆర్ఎస్ దాడిలో గాయపడిన కాంగ్రెస్ కార్యకర్త జావిద్ ఖాన్‌ను మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. క్యాతనపల్లి లో ఇటీవల బిఆర్ఎస్ నాయకులు జరిపిన దాడిలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జావిద్ ఖాన్‌ను రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి మందమర్రిలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ధైర్యం చెప్పారు. ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి పలు ముఖ్యాంశాలను వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కోసం ఏ టి సి సెంటర్లలో హార్టీకల్చరల్, అగ్రికల్చరల్ కోర్సులను ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఏటిసి సెంటర్లలో చదివే ప్రతి విద్యార్థికి రూ. 2,000 స్కాలర్షిప్ అందిస్తామని చెప్పారు. చెన్నూరు నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు మంజూరు చేశామని, రాబోయే ఏప్రిల్ నెలలో మరో 2,000 ఇండ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఇంటింటికి తాగునీరు అందించేందుకు అమృత్ పథకం కింద రూ. 100 కోట్లతో పనులు జరుగుతున్నాయని, ఆరు నెలల్లో పూర్తిచేసి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఎండాకాలంలో తాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు నీరు అందించాలని సూచించినట్లు చెప్పారు. గత బిఆర్ఎస్ హయంలో డ్రైనేజీ కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని ఆరోపించిన మంత్రి గారు, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు.

# జిల్లాలో మూడవ రోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 27 :** జగిత్యాల జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించారు. జనరల్ కోర్సులకు సంబంధించి 6750 విద్యార్థులకు గాను 6614 విద్యార్థులు హాజరు కాగా 136 మరియు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 1142 విద్యార్థులకు గాను 1057 హాజరు కాగా 85 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తంగా 97.19 శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు. జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత రాయికల్ లోని ప్రణతి జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ఏర్పాట్లను, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. కాగా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ స్పెషల్ అబ్జర్వర్ కూడా జిల్లాలో ఆరు సెంటర్లను పరిశీలించారు. జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి కి లోనవుతున్న వారు టెలి మానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసిమానసిక వైద్యుల సహాయం పొందగలరని జిల్లా పరీక్షల కన్వీనర్ బి. నారాయణ తెలిపారు.

# విద్య,వైద్యానికి హబ్ జగిత్యాల

**-ప్రభుత్వ ఆస్పత్రుల వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 27 :** జగిత్యాల విద్య, వైద్యానికి హబ్ గా మారిందని, ప్రభుత్వ ఆస్పత్రుల వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మోతె రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో 42 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.11లక్షల 70వేల విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చె స్తుందని, జగిత్యాల జిల్లా విద్య, వైద్యానికి కేంద్రంగా మారిందన్నారు. రూ.235కోట్లతో 400 పడకల నూతన ఆస్పత్రికి పనులు జరుగుతున్నాయని, 334 వైద్య పోస్టులు మంజూరు అయ్యాయని తెలిపారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ప్రభుత్వం కృషి చేస్తుందని,జగిత్యాల నియోజకవర్గంలో 14పల్లె దవాఖానాలు ఏర్పాటు చేశామని,మారుమూల ప్రాంతాల్లో సైతం నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి, కట్ట రాజేందర్, బొలిశెట్టి గంగా రెడ్డి,గోడ్శిల గంగాధర్,మహేష్,చెరుకు జాన్,మల్లేశం,ప్రకాష్, సర్పంచులు, ఉప సర్పంచులు,మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 27 :** సెకండ్ ఎడిషన్ సీఎం కప్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ కిక్ బాక్సింగ్ విభాగంలో ఏ హర్షిత్ గోల్డ్ మెడల్, పి కృష్ణ గోల్డ్ మెడల్, ఆర్ అక్షయ్ సిల్వర్ మెడల్, ఎం సాయి సృజన్ బ్రాంజ్ మెడల్, బి కనిష్క్ బ్రాంజ్ మెడల్ సాధించగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ రవి కుమార్, నాయకులు సమీండ్ల శ్రీనివాస్, గన్నె రాజిరెడ్డి,జగిత్యాల జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మోర సుమన్ కుమార్, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి సంతోష్, కోచ్ గణేష్,ఆకుల మల్లేశం, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు మోహన్, తిరుమలయ్యా, శేఖర్, మోహన్ రెడ్డి,కూతురు రాజేష్,హరీష్,తదితరులు పాల్గొన్నారు.

